# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

### ఎన్నికలకు ముందే మాట మార్పు..



ఎన్నికలకు ముందే పీసీసీ అధ్యక్షుడు రైతుబంధుపై మాట మార్చాడు. కౌలు రైతుకు రైతు బంధు ఇస్తే..యజమానికి రాదని, యజమానికి వస్తే కౌలురైతుకు రాదని చెప్పడం చూస్తుంటే.. అధికారంలోకి వచ్చిన తర్వాత వారు మ్యానిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను అమలు చేస్తారన్న నమ్మకం లేదు. కాంగ్రెస్ బుద్ధి ఎన్నికల ముందే బయటపడటం చాలా మంచిదైంది. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజలు ఆగమవుతారు. నా ఓటు రైతన్నలకు అండగా ఉన్న బీఆర్ఎస్‌కే. – **సాయిలు, రైతు, చిన్ననందిగామ, కొడంగల్**

### రైతులను ముంచేందుకు..



కాంగ్రెస్ నాయకుల మాటలు రైతులను ఆగం చేసేలా ఉన్నాయి. రైతుబంధుపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. రైతుబంధును భూయజమాని లేదా కౌలుదారుల్లో ఒకరికే ఇస్తామని చెప్పడంతో పట్టాదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కౌలు చట్టం తీసుకొస్తామని చెప్పడంతో వారు తమ భూములను కౌలుకు ఇచ్చేందుకు కూడా సుముఖత చూపడంలేదు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే మళ్లీ పాత రోజులే వస్తాయి. నా ఓటు బీఆర్ఎస్‌కే. **– పట్లోళ్ల నర్సింహారెడ్డి, ధారూరు**

### రేవంత్.. తన నిజస్వరూపాన్ని చూపాడు




రేవంత్‌రెడ్డి బూటకపు మాటలు చెప్పి తెలంగాణలో అధికారంలోకి రావాలని కలలు కంటున్నాడు. రైతుబంధుపై ఎన్నికల్లో విజయం సాధించక ముందే తన నిజ స్వరూపాన్ని చూపాడు. భూయజమానులు, కౌలు రైతులను మోసం చేసేలా ప్రకటనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా ఓడించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది.

**నారాయణరెడ్డి, రైతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్, గాజీపూర్, పెద్దేముల్**

# ఖతం.. బైబై

## 'రైతుబంధు'పై మాట మార్చిన రేవంత్‌పై రైతుల ఆగ్రహం

- కౌలు రైతుకు ఇస్తే.. భూయజమానికి ఇవ్వలేమని వ్యాఖ్య
- ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీ
- కౌలు కాలమ్‌తో భూ యజమానులకు అన్యాయం చేసేందుకు కుట్ర
- కాంగ్రెస్ బూటకపు హామీలపై భగ్గుమంటున్న రైతులు, ప్రజలు
- రూ.16వేలు ఇస్తామన్న సీఎం కేసీఆర్ ప్రకటనపై విశ్వాసం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు




వికారాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ బూటకమేనని స్పష్టమైంది. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్, కౌలుదారు చట్టంతోపాటు పలు హామీలను ఇచ్చింది. అయితే రైతుబంధును భూమి యజమాని, కౌలు రైతుల్లో ఎవరో ఒకరికి మాత్రమే ఇస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పేర్కొనడంతో రైతులపై కాంగ్రెస్ కపట ప్రేమ బట్టబయలు కావడంతో జిల్లా రైతాంగం భగ్గుమంటున్నది. రోజుకొక పథకంపై రేవంత్‌రెడ్డి మాట మార్చుతుండడంపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ బూటకమేనంటూ జిల్లాలో ని ప్రజలు, అన్నదాతలు మండిపడుతున్నారు. రైతులను అప్పుల భారం నుంచి తప్పించేందుకు సీఎం కేసీఆర్ రైతు బంధు పథకాన్ని తీసుకొచ్చారు. అయితే భూయాజమాన్య హక్కులకే ఎసరు పెట్టేలా కుయుక్తులు పన్నుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు, అన్నదాతలు సిద్ధమయ్యారు. అంతేకాకుండా కాంగ్రెస్‌కు ఓటేస్తే 24 గంటల కరెంట్ కట్, ధరణి పోర్టల్‌ను తొలగిస్తాం వంటి వ్యాఖ్యలతో జిల్లా రైతాంగం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి జై కొడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా ఎకరా కు రూ.10 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తుండడంతో పంట రుణాల కోసం బ్యాంకులు, వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగాల్సిన తిప్పలు అన్నదాతలకు తప్పాయి. కాగా రైతుబంధు పథకం కింద ఇప్పటివరకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,622 కోట్ల సాయాన్ని జిల్లాలోని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు సాయాన్ని ఎకరాకు పలు విడుతలుగా రూ.16 వేలకు పెంచుతామన్న హామీతో జిల్లా రైతాంగం బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నది.

### కాంగ్రెస్ వస్తే రైతుల బతుకు ఆగమే



కాంగ్రెస్ నాయకులు మాటపై ఉండరాని చెప్పేందుకు ఇది మరో సాక్ష్యం. ఉనికిని చాటుకునేందుకు ఎన్నో హామీలిచ్చి.. వాటిని అమలు చేయకపోవడమే వారి నైజం. రైతుబంధుపై కాంగ్రెస్‌కే పూర్తి అవగాహన లేదు. పూటకో మాట మాట్లాడుతూ రైతులతో చెలగాటం ఆడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులు ఆగమవుతారు. సీఎం కేసీఆర్‌తోనే రైతులకు అన్ని సమకూరుతున్నాయి. నా ఓటు బీఆర్ఎస్ ప్రభుత్వానికే.

**రాజూనాయక్, పలుగురాళ్ల తండా, కొడంగల్**

### మాట మార్చడం సిగ్గుచేటు..



ఎన్నికల్లో విజయం సాధించక ముందే రేవంత్‌రెడ్డి రైతుబంధుపై మాట మార్చడం సిగ్గుచేటు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధును ..భూ యజమానికి లేదా కౌలుదారుకు ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అవుతుంది. కానీ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చెప్పిన విధంగా రైతు బంధును పంపి ణీ చేస్తూ ఆదుకుంటున్నది. ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ కంటే ప్రజలకు అండగా ఉండే బీఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజలందరూ మద్దతునిస్తారు. నా ఓటు బీఆర్ఎస్‌కే.. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే నా మద్దతు.

**- చిట్లపల్లి అంజయ్య, రైతు, తట్టేపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్, తట్టేపల్లి, పెద్దేముల్**

### ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే..



రైతుబంధును భూయజమాని లేదా కౌలుదారుల్లో ఒకరికే ఇస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి స్పష్టమైంది. వారికి రైతులపై ఎలాంటి ప్రేమ లేదు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే మ్యానిఫెస్టో పేరుతో ప్రజలు, రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయాలని చూసే కాంగ్రెస్ పార్టీ మాకు వద్దే..వద్దు. రైతులను ఆదుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటాం.

**-మరం రాజశేఖర్, మందిపల్, కులకచర్ల**

### కాంగ్రెస్ అధికారంలోకి రావొద్దు



రేవంత్‌రెడ్డి ప్రచారంలో ఇస్తున్న హామీలన్నీ బూటకమే. ఎన్నికల్లో గెలిచి ప్రజలను మోసం చేసేందుకే సాధ్యం కాని హామీలు ఇస్తున్నారు. ఇప్పటివరకు రైతుబంధు భూయజమానులు, కౌలుదారులకు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇద్దరికి ఇవ్వడం కుదరదని చెప్పడం వారి మోసాన్ని మరోసారి బయటపెట్టింది. ఆ పార్టీ అధికారంలోకి రావొద్దు.. వస్తే ప్రజలు ఆగం అవుతారు. రైతుల బాగుకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కే నా మద్దతు.

**అజారుద్దీన్, చన్గోముల్ గ్రామం, పూడూరు మండలం**

### కాంగ్రెస్ వచ్చేది లేదు...సచ్చేదిలేదు..



తెలంగాణలో అమలు కానీ గ్యారెంటీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు...సచ్చేదిలేదు.. తెలంగాణ రైతులు కాంగ్రెస్ చేతిలో మోసపోయేందుకు సిద్ధంగా లేరు. ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ సీఎం అవుతారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుబంధు పెంపుతో పాటు, మిగతా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తారు. ప్రజలను వంచించాలని చూస్తున్న కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు.

**-లక్ష్మయ్యముదిరాజ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్, దోమ**

### ఆరు గ్యారెంటీలన్నీ బూటకమే



రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు అమలుకు సాధ్యంకాని హామీలుస్తున్నారు. మొన్నటి వరకు కౌలు రైతులు, భూయజమానులకు రైతు బంధు ఇస్తామని చెప్పిన ఆయన.. ఇప్పుడు మాట మార్చి.. ఇద్దరిలో ఒక్కరికే ఇస్తామని చెప్పడం సరికాదు. దీంతో ఆరు గ్యారంటీలు కూడా అధికారంలోకి వస్తే అమలవుతాయన్న నమ్మకమే లేదు. ప్రజలు, రైతులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులను ఈ ఎన్నికల్లో ఓడిస్తాం. బీఆర్ఎస్‌కే నా మద్దతు.

**- రామూనాయక్, రైతు, సంగాయపల్లి తండా, మహ్మదాబాద్**